Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, జూన్ 23, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మావోయిస్టులను నిద్రపోనివ్వను: హెూంమంత్రి అమిత్‌షా



రాయ్‌పూర్: మావోయిస్టులు సాధారణగా వర్షాకాలంలో విశ్రాంతి తీసుకుంటారని, కానీ ఈ వర్షాకాలంలో కూడా మావోయిస్టులను నిద్రపోనివ్వనని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. వర్షాకాలంలో కూడా ప్రభుత్వ ఆపరేషన్ కొనసాగుతుందని హెచ్చరించారు. చర్చల ప్రసక్తే లేదన్న మంత్రి.. అడవుల్లో ఉన్న మావోయిస్టులంతా ఆయుధాలు వదిలి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని, అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు.





# యుద్ధంలోకి అమెరికా

### శక్తిమంతమైన జిబియు57 బంకర్ బస్టర్ల ప్రయోగం

### అమెరికాలోని వైట్‌మన్ ఎయిర్ బేస్ నుంచి ఇరాన్‌పై దాడికి బయలుదేరిన ఏడు బి2 స్పిరిట్‌లు, ఎనిమిది కెసి-135 స్ట్రాటో ట్యాంకర్లు 37 గంటల ప్రయాణం తర్వాత టార్గెట్ ఛేదన

- దాడులను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- దాడులను స్వయంగా ధ్రువీకరించిన అమెరికా అధ్యక్షుడు
- ఫోర్డో అణుస్థావరం సర్వనాశనం అయ్యిందని పోస్ట్
- శాంతి కావాలో.. విషాదం కావాలో తేల్చుకోవాలని ఇరాన్‌కు హెచ్చరిక
- చరిత్ర సృష్టించారని ట్రంప్‌నకు ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహు ప్రశంస
- దాడిని తీవ్రంగా ఖండించిన ఇరాన్
- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ
- ఐక్యరాజ్య సమితి, రష్యా, చైనా సహా పలు దేశాలు తీవ్ర ఖండన
- అమెరికా చర్యను సమర్థించిన బ్రిటన్ భద్రతా మండలి సమావేశం

**ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' విజయవంతమైందని అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ జనరల్ డేనియల్ కెయినీ చెప్పారు. ఈ మొత్తం ఆపరేషన్ కేవలం 25 నిమిషాల్లోనే ముగిసిందని తెలిపారు. ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ సైన్యానికి ఇరాన్‌లో గగన తల రక్షణ వ్యవస్థ నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురు కాలేదని, ఆపరేషన్ పూర్తయిన వెంటనే తమ విమానాలు క్షేమంగా తిరిగివచ్చా యని స్పష్టం చేశారు. ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామ ర్‌లో ఏడు స్టెల్త్ బి-2 బాంబర్లు పాల్గొన్నాయని తెలిపా రు. ఈ బాంబర్లు 14 భారీ ఆర్డినెన్స్ పెనెట్రేటర్ బాంబులను(బరువు 13,600 కిలోలు) ఫోర్డో, నతాంజ్ అణు కేంద్రాలపై జారవిడిచాయని పేర్కొన్నారు. అలాగే టోమాహాక్ క్షిపణులు ఇస్ఫహాన్ అణు కేంద్రాన్ని ధ్వంసం చేశాయని వివరించారు.**

దుబాయ్/టెహ్రాన్/వాషింగ్టన్ : ఆదివారం తెల్లవారుజామున అమెరికా ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలపై దాడులకు దిగింది. ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య సాగుతున్న ఘర్షణల దశలో అమెరికాప్రత్యక్ష జోక్యం విషయంలో ట్రంప్ ఇన్నిరోజులు ఏమి చెప్పకుండా దాటవేస్తూ వచ్చారు. ఒక్కరోజు క్రితం ఇరాన్‌కు రెండు వారాల గడువు ఇస్తున్నట్లు తెలిపారు. అయితే 24 గంటల వ్యవధిలోనే ఇరాన్‌పై అమెరికా ఆకస్మిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరాన్‌ను కలవరపర్చింది. మరో వైపు ప్రపంచవ్యాప్తంగా ఈ పరిణామంపై ఆందోళన నెలకొంది. ఈ ప్రాంతీయ ఘర్షణ ఎంత దూరం వెళ్లుతుంది? ఏ ప్రాంతాల వరకూ విస్తరిస్తుందనే భయాలు నెలకొన్నాయి. కొండలను , దుర్భేధ్య ప్రాంతాలను కూడా పిండిచేయగల శక్తివంతతమైన బి 2 స్పిరిట్ స్టెల్త్ బాంబర్లతో అమెరికా వైమానిక దళ విమానాలు ఇరాన్‌లోని నిర్ణీత లక్షాలను ఎంచుకుని బాంబుల వర్షం కురిపించాయి. ఈ చర్యతో యుద్ధ వాతావరణం మరింత భగ్గుమంది. ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ఇతర కీలక కమాండర్లు ఎక్కడున్నారు? ఏ కలుగుల్లో ఇరాన్‌కు చెందిన ప్రధాన అణు స్థావరాలు దాగి ఉన్నాయి? అనే విషయాలన్ని కూడా తమ దేశ ఇంటలిజెన్స్ విభాగానికి తెలుసు. దీనికి అనుగుణంగానే కొండలను కూడా దెబ్బతీయగల శక్తివంతమైన బి 2 బాంబులతో ఇరాన్‌పై దాడి జరుగుతుందని చెపుతూ వచ్చిన ట్రంప్ ఇప్పుడు అన్నంత పని ముందుగానే చేశారు. 30 వేల పౌండ్ల బరువైన బంకర్ బ్లస్టర్ బాంబులను

(మిగతా 2వ పేజీలో)



## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిజెపిపై విషప్రచారం:బండి సంజయ్

# నేడు కేబినెట్ భేటీ

- మధ్యాహ్నం 3గంటలకు సిఎం రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం
- చర్చకు రానున్న బనకచర్ల ప్రాజెక్టు, రాజీవ్ యువవికాసం



హైదరాబాద్: రా ష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సోమవారం జరిగే మంత్రివ ర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీ సుకునే అవకాశం ఉంది. గ్రామ పం చాయతీ ఎన్నికలు, జిల్లా మండల పరిషత్ ఎన్నికల్లో వేటికి ముందుగా నిర్ణయించాలనే అంశంపై స్పష్టత రా నున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలంయలో మంత్రివర్గ సమావే శం జరుగనున్నది. ఈ సమావేశం లో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారు. స్థాని క సంస్థల ఎన్నికలు, బనకచర్ల ప్రా జెక్ట్, రాజీవ్ యువ వికాసం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. కేబినెట్ స మావేశంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ స్థాయిలో జరి గే ఎన్నికల షెడ్యూల్‌పై ప్రాథమిక చర్చ జరిగే అవకాశం ఉంది. తద్వా రా స్థానిక సంస్థల పాలనను మరిం త బలోపేతం చేయాలనే ప్రభుత్వ యోచిస్తున్నట్లు

(మిగతా 2వ పేజీలో)



## 'పరిపాలన చేతకాక, హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారు'




## ఇండ్లు ఇవ్వకుండా ఓట్లు అడగం

రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



## తెలుగు రాష్ట్రాల్లో కలకలం.. పెళ్లైన నెల రోజులకే భర్త హత్య?



## పన్నేతర ఆదాయం పెంచండి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

# కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిజెపిపై విషప్రచారం : బండి సంజయ్

కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచంలా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిజెపిపై విషప్రచారం జరుగుతోందని, ఈ ప్రాజెక్టు విషయంలో తమ పార్టీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, ప్రధానమంత్రి మోడీ చెప్పిన మాటలే పార్టీ విధానం అన్నారు. ఈ ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరపాలన్నదే తమ డిమాండ్ అన్నారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సిబిఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కెసిఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. ఇన్ని లక్షల కోట్లతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతూ నీతివంతమైన పాలన అందిస్తున్న మహానాయకుడు మోడీ ఏ ఆధారాల్లేకుండా కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంగా మారిందని చెబుతారా? ఆలోచించాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇక కెసిఆర్ కుటుంబం ఏస్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కెసిఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై తమకు నమ్మకం లేదని, సిబిఐ విచారణ జరపాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు. కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారుసులతో కాళేశ్వరం కట్టా రని బిఆర్ఎస్ చెబుతుంటే%ొ% ఆ ఆధారాలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు కదా? వాస్తవాలు ఆధారాలతో సహా ప్రజల ముందుంచాలని కోరుతున్నామని అన్నారు. కాళేశ్వరం వల్ల వచ్చిన లాభమేంది? రూ.లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దోచుకోవడం తప్ప సాధించిందేముంది? కాళేశ్వరం వల్ల భూగర్భజలాలు పెరిగాయి.. పంట దిగుబడి పెరిగింది.. కాల్వలు నిండాయని చెప్పడం పచ్చి అబద్ధం అని మండిపడ్డారు. కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చింది కదా? మరి దీనికేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వానలు పడి కాలువలు, చెరువులు నిండితే కాళేశ్వరం వల్లే అవనీ నిండినట్లు ఫోజులు కొట్టిన దుర్మార్గులు బిఆర్ఎస్ నేతలని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకు సాగాలన్నదే తమ పార్టీ అభిమతం అన్నారు. 'కెసిఆర్‌కు నోటీసులు ఒట్టి డ్రామా%ొ%. అందుకే ఎన్ని కేసులున్నా అరెస్ట్ చేయడం లేదు.. మాకు అధికారం ఉంటే ఈపాటికే కెసిఆర్‌ను, అవినీతిపరులను ఎప్పుడో జైల్లో వేసేవాళ్లం. రాష్ట్ర ప్రభుత్వంతో పనిలేకుండా కేంద్రమే నేరుగా సిబిఐతో విచారణ చేయించే అవకాశముంటే%ొ% కాళేశ్వరం, ఫోన్



ట్యాపింగ్ వ్యవహారంలో ఈపాటికే వాళ్లను బొక్కలో వేసేవాళ్లం' అని అన్నారు.

**కాంగ్రెస్, బిఆర్ఎస్ వేర్వేరు కాదు..**

నిజానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కానేకాదని, సంయుక్తంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ రెండు పార్టీలు నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేనందునే డిజైన్‌ను మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పడం పచ్చి అబద్ధమని అన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర 165 టిఎంసిల నీటి లభ్యత ఉందని సాక్షాత్తు సిడబ్ల్యుసిఎ రిపోర్ట్ ఇచ్చిందన్నారు. తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టు కడితే రూ.38 వేల కోట్లతోనే పూర్తయితది, కానీ కెసిఆర్ కుటుంబానికి కమీషన్లు రావు.. అందుకే కాళేశ్వరం పేరుతో డిజైన్‌ను మార్చి 38 వేల కోట్ల ప్రాజెక్టును 1 లక్షా 20 వేల కోట్లకు పెంచి ఎటిఎంలా వాడుకున్నరని ఆరోపించారు. 'కాళేశ్వరం సహా అన్ని నిర్ణయాలు కెసిఆర్ ఒక్కరే సొంతంగా తీసుకున్నారన్నది నిజం. ఆ మాట ఆయనే చాలాసార్లు చెప్పిండు కదా. నదులకు నడక నేర్పింది కెసిఆరేనని ఆ కుటుంబమంతా మాట్లాడింది కదా? ఇయాళ ఎందుకు మాట మారుస్తున్నారు? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయం తనది కాదని ఎందుకు తోకముడుస్తున్నారు..? ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టు స్థలాలపై మంత్రి ఉత్తమ్‌తో మట్లాడతా..**

కరీంనగర్ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన ఫైల్ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడానని పేర్కొన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితోనూ మాట్లాడి తప్పకుండా స్థలాలిచ్చేలా కృషి చేస్తానని అన్నారు. మిగిలిన అర్హు లైన జర్నలిస్టులందరికీ కూడా స్థలాలు ఇప్పించేందుకు యత్నిస్తానని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తప్పకుండా స్థలాలిచ్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు.

## యుద్ధంలోకి అమెరికా

తీసుకువెళ్ల గలిగే సామర్థ్యపు ఆరు బి 2 స్టెల్త్ బాంబరు విమానాలు మిసోరీ నుంచి బయలుదేరిన ఆరు గంటలలోనే ఇరాన్‌లోని కీలక నిర్ణీత స్థావరాలపై దాడులు జరిగాయి. అమెరికా సాగించిన దాడులకు ది ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ అని పేరు పెట్టారు. ఈ మొత్తం ప్రక్రియలో 125కు పైగా యుద్ధ విమానాలు వివిధ దశలో పాల్గొన్నాయి. దాడులు ఆరంభ ఆదేశాలు వెలువరిస్తూనే ప్రెసిడెంట్ ట్రంప్ వైట్‌హౌస్ నుంచి జాతిని ఉద్దేశించి మాట్లాడారు. అత్యంత కీలకమైన మూడు అణు కేంద్రాలు ఫోర్డో , నటాంజ్, ఇస్ఫహాన్‌లను పూర్తిగా ధ్వంసం చేశామన్నారు. ప్రత్యేకించి తాము ఎంచుకున్న ఫోర్డో స్థావరం పైనే అత్యధిక బాబబర్లను వాడినట్లు తెలిపారు. పసిఫిక్ పై పలు ఫైటర్ విమానాలను మొహరించి సిద్ధంగా ఉంచిన విషయాన్ని కూడా వెల్లడించారు. ఇరాన్‌పై దాడుల గురించి అమెరికా సైనిక బలగాల సంయుక్త అధినేత జనరల్ డన్ కైన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలిపారు. మొత్తం మీద ఏడు స్టీల్త్ బి 2 బాంబర్లను దాడులకు వినియోగించారు. తమ బాంబరు విమానాలు ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలు ఫోర్డో, నటాంజ్ అణు కేంద్రాలపై దాడి జరిపాయి. ఇక ఇస్ఫహాన్ కేంద్రంపై అమెరికాకు చెందిన టామ్‌హాక్ మిస్సైల్స్ విరుచుకుపడ్డాయి. మిసోరిలోని వైమానిక స్థావరాల నుంచి బాంబర్లు వేర్వేరు సమయాలలో బయలుదేరి, లక్షాలను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చాయని ఆర్మీ చీఫ్ తెలిపారు. 2001 సెప్టెంబర్ 11 దాడుల తరువాత సాగిన బి 2 సుదీర్ఘ మిషన్ ఇదే అని వెల్లడించారు. అమెరికా దాడులకు 14 బంకర్ విచ్ఛిన్న బాంబులు, రెండు డజన్లకు పైగా క్షిపణులు , 125కు పైగా సైనిక విమానాలు వాడినట్లు తెలిపారు.

## 'పరిపాలన చేతకాక, హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారు'

హైదరాబాద్: ధనిక రాష్ట్రంగా మొదలైన తెలంగాణ.. లక్షల కోట్లు అప్పుల పాలైందని కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే.. ఒక కుటుంబం బారినపడి బలి అయ్యిందని మండిపడ్డారు. అవినీతి పాలనతో, దోపిడితో,, కుంభకోణాలతో, అహంకారంతో, కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దెబ్బ తీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పార్టీని ఏ రకంగా పని చేసిందో మనం చూశామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక గడిచిన ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే ఆ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసిందన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, దళితులకు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. అప్పులు ఇచ్చే వారు లేరని, తనను నమ్మే వాడు లేడని సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తేశాడన్నారు. పరిపాలన చేతకాక, హామాలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేతులెత్తేసిందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.



# నేడు కేబినెట్ భేటీ

తెలిసింది. మంత్రివ ర్గ సమావేశం నిర్ణయాల ద్వారా ప్ర జల సంక్షేమానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించనున్న కేబినెట్**

బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చించే అంశంపై కేబినెట్ భేటీ చర్చించనున్నట్లు తెలిసిం ది. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో స్పష్టత ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలపై ఎపి సిఎం చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. తాము ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. వివాదాలకు కాదు, పరిష్కారాలకు తాము సిద్ధం అని సిఎం పేర్కొన్న నేపథ్యంలో సోమవారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి.. ఆ తర్వాత ఎపి సిఎం చంద్రబాబును చర్చలకు ఆహ్వానించనున్నట్లు తెలిసింది. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఇటీవల కాళేశ్వరం కమిషన్ ముందు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు మంత్రులు ఈటల రాజేందర్, హరీష్‌రావు విచారణ సందర్భంలో చెప్పిన నేపథ్యంలో కేబినెట్ తీర్మానాలు తమకు అందజేయాలని కోరుతూ జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ నెల 30వ తేదీలోగా కమిషన్ అప్పటి కేబినెట్ తీర్మానాలు పంపిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాళేశ్వరం కమిషన్‌కు అప్పటి కేబినెట్ తీర్మానాలు అందేసే అంశంపై మంత్రివర్గం సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది.

# తెలుగు రాష్ట్రాల్లో కలకలం.. పెళ్లైన నెల రోజులకే భర్త హత్య?

కర్నూల్: మేఘాలయ హనీమూన్ మర్డర్ తరహాలో.. తెలుగు రాష్ట్రాల్లో మరో హనీమూన్ మర్డర్ కలకలం రేపుతోంది. పెళ్లైన నెలరోజులకే, కొత్త పెళ్లి కొడుకు దారుణంగా హతమయ్యాడు. ఈ హత్యకు పాల్పడింది బాధితుడి భార్యేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 11 రోజులకే హనీమూన్ పేరుతో ప్రియుడు రాజ్ కుష్వాహతో కలిసి భార్య సోనమ్ రఘువంశీ తన భర్త రాజా రఘువంశీని మేఘాలయాలో హతమార్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే తరహా ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోంది. అయితే, ఈ హనీమూన్ హత్య ప్రణాళికా హత్యా? లేక పాతకక్షల కారణంగా జరిగిందా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే.. జోగులాంబ గద్వాల జిల్లాలో అదృశ్యమైన యువకుడు నంద్యాల జిల్లా పాండ్యంలో హత్యకు గురయ్యాడు. మహబూబ్ నగర్ పట్టణం



ఘంటవీధికి చెందిన జి.తేజేశ్వర్ లైసెన్స్ సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 17నుంచి తేజేశ్వర్ కనపకడపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తేజేశ్వర్ నంద్యాల జిల్లా పాణ్యం సమీపంలోని పిన్నాపురంలో దారుణ హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు తేజేశ్వర్‌కు కర్నూల్ చెందిన యువతితో వివాహం జరిగింది. నిందితుల్ని గుర్తించిన కఠినంగా శిక్షించాలని బాధితుని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. మే 18న బీచ్‌పల్లిలో తేజేశ్వర్‌కు కర్నూలు జిల్లాకు చెందిన యువతితో వివాహం జరిగింది. వివాహం జరిగిన రోజుల వ్యవధిలో భర్త తేజేశ్వర్ హత్యకు గురికావడం కలకలం రేపింది. తేజేశ్వర్ హత్యపై అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు అతని భార్యపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితుడి బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.




## పన్నేతర ఆదాయం పెంచండి

హైదరాబాద్: పన్నేతర రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని ఇన్‌ప్రాస్ట్రక్చర్ అం డ్ కేపిటల్ సబ్ కమిటీ ఛైర్మన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఆదివా రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉ ప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. పన్నేతర రెవెన్యూతో పా టు కేంద్ర నిధులను కూడా సాధించుకోవాలని చెప్పారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూ డా ఆపకుండా కొత్తగా 33,600 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అధికారంలోకి వచ్చిన 202324 ఆర్థిక సంవత్సరంలో మన ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని ఆయన చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్ ను అన్ని శాఖలకు సమానంగా పంచాలని, శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్ లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాముఖ్యతలను అనుసరించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రం అవసరాలు, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చు చేయాలని, ఖర్చులను కూడా రేషన్‌లైజ్ చేసుకుని ప్రియారిటీ అధారంగా ముందుకు వెళ్లాలని సూచించారు. రెవెన్యూ తీసుకువచ్చే శాఖలపై సీరియస్‌గా దృష్టి సారించాలని కోరారు. అవసరాల మేరకు నిధులు ఖర్చు చేయాలని, స్టేట్ రియలిస్టిక్ గా, లాజికల్‌గా ఖర్చులు చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇండ్లు ఇవ్వకుండా ఓట్లు అడగం

రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతామని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగబోమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా, నకిరేకల్ మినీ స్టేడియంలో స్థానిక ఎంఎల్ఎ వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేసిన 3,500 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు వేసుకుంటున్నారని, ఇది దేనికి సంకేతమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాంతిభద్రతలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వానికి శాంతిభద్రతల విషయంలో చిత్తశుద్ధి ఉందన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారని అన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదోడి ఇంటికలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి సహచర మంత్రులు అందరం కలిసి ప్రణాళిక రూపొందించి ముందుకెళ్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో 93 వేలు ఇల్లు మొదలుపెట్టి 66 వేలు పూర్తి చేసి 30 వేలు మొండిగోడలు మిగిల్చిందన్నారు. ప్రతి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రకటనలు, పబ్లిసిటీ తప్ప చేసింది శూన్యమని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేద వాడి ఇంటి కలను నెరవేర్చి దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని



తెలిపారు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. 8 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసిందని చెప్పారు. దానికి నెలకు రూ.6,500 కోట్లు అసలు, వడ్డీ కలిపి తాము బ్యాంకులకు చెల్లిస్తున్నామని తెలిపారు.. అప్పు ఉన్న మాట వాస్తవం. అప్పు పుట్టని మాట వాస్తవం.. అయినా ఎక్కడ కూడా తగ్గకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల 60 వేల దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వాతంత్ర్యాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యుడు కోరిన విధంగా వారం రోజుల్లో రామన్నపేట, నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిబంధనలు సడలించాలని కోరారు. సన్న బియ్యం, రైతు భరోసా, బీమా అన్నింటి పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతున్నదని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావోకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. భూమి ఉన్న ప్రతి వ్యక్తికి భూ భారతి చట్టం ఒక వరం అన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, శాసనమండలి మాజీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్‌పి సిఒఓ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూజార్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ మార్కెట్ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ ప్రధాన కార్యదర్శిగా జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జేవిఆర్)

## అభినందించిన కాపు నేతలు...
## ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి...
## జె.వి.ఆర్ డిమాండ్...





సోమాజిగూడ:వాయిస్ టుడే : తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర సంఘానికి జరిగిన ఎన్నికల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సినీ నిర్మాత, ప్రముఖ సంఘ సేవకులు జె.వెంకటేశ్వరరావు (జె.వి.ఆర్) ఎన్నికయ్యారు. ఆదివారం సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షులుగా కొండా దేవయ్య పటేల్ ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శి గా జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జె.వి.ఆర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిన్నప్పటినుంచి సమాజ సేవలో ఉంటూ, డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా డీసీఎంఎస్ చైర్మన్ గా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడిగా, తెలంగాణ ఫిలిం ఛాంబర్ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడిగా వివిధ హొదాల్లో పనిచేస్తున్న ప్రముఖ సంఘ సేవకునిగా సేవలందిస్తున్న జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జేవిఆర్) మున్నూరు కాపు సంఘం (పటేల్స్) ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మున్నూరు కాపు కుల పెద్దలు పార్టీలకు అతీతంగా నాయకులు హర్షం తెలియజేస్తున్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రధాన అనుచరుడైన జల్లెపల్లి వెంకటేశ్వరరావు కోదాడ ఎమ్మెల్యే పద్మావతినీ, హుజూర్ నగర్ ఎమ్మెల్యేగా, నల్గొండ ఎంపీగా ఉత్తంకుమార్ రెడ్డిని గతంలో జరిగిన పలు ఎన్నికల్లో జె.వి.ఆర్ కీలకపాత్ర వహించి వారి విజయంలో పాలుపంచుకున్నారు. సౌమ్యుడైన జేవిఆర్ ఎవరికి ఏ అవసరం ఉన్నా, ఆపద వచ్చినా అన్న అంటే నేనున్నానని ముందుండి ఆప్యాయంగా పలకరించి తన చేతనైనంతవరకు సహాయం చేసే మనస్తత్వం జల్లేపల్లిది. కాంగ్రెస్ పార్టీ నేతగా, బీసీ నాయకునిగా, ఫిలిం ఛాంబర్ ఉపాధ్యక్షుడిగా, సోషల్ వర్కర్ గా, బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షునిగా, డీసీఎంఎస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ బిజీగా ఉన్నప్పటికీ, మున్నూరు కాపు లను రాజకీయంగా ఉన్నత స్థానానికి తీసుకురావడానికి ఇతోదికంగా శ్రమిస్తున్నారు. ఇప్పటివరకు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జేవిఆర్) తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం (పటేల్స్) కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం తెలుపుతున్నారు. ఈ సందర్భంగా జెవిఆర్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులకు చట్టసభల్లో ప్రాధాన్యం దక్కాలని, రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల తో పాటు అసెంబ్లీ, కౌన్సిల్, లోక్ సభ రాజ్యసభలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జేవిఆర్) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# అర్హత కలిగిన విద్యార్థులకు చీర సుచిత్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
## చేతుల మీదుగా విద్యార్థులకు నగదు ప్రధానం



సికింద్రాబాద్: జూన్ 22 (వాయిస్ టుడే ప్రతిని) : ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో దేశంలో అక్షరాస్యత శాతం పెరిగిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే విధంగా కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. ఇటీవల కాలంలో అన్ని పరీక్షల్లో బాలికలే గొప్పగా రాణిస్తున్నారని అన్నారు. విద్యా సంవత్సరం తో ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలలో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తరగతి గదులు, మూత్రశాలలు,త్రాగు నీటి సరఫరా, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీ గుండగోని భరత్ గౌడ్ (బీజేపీ జిల్లా అధ్యక్షుడు), శ్రీశైలం గౌడ్, ఎస్ ఆర్ మల్లేష్, యోగేష్ జీ (జైన్ మందిర్), నెమలి ఆనంద్, శ్రీనివాస్ యాదవ్ (ఓబీసీ), నరేంద్ర పాల్, ఎస్. ప్రవీణ్, కనకంట్ల హరి, ఆకుల ప్రతాప్, గోపి కా శ్రీ కిషన్ జీ, ఆనంద్ వ్యాస్, చెర శ్రీనివాస్, మదన్, అప్. వినయ్, రవి, దుర్గాప్రసాద్, మహేష్ సార్, సురేష్ సర్, బి. సంతోష్, వేణు, ధనరాజ్, నరేష్, యశ్వంత్, రఘు, ఆదేశ్, అమర్‌నాథ్, మరియు నితీష్ బోలే.మహిళా మోర్చా నుండి, కల్యాణి, కోమల్, నిర్మల, అంజు, జయ, అశ్విని, స్వప్న మరియు ఓమ్ని ప్రముఖులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలుచేసి ఎన్నికల నిర్వహించాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత....
### ఆర్. కృష్ణయ్య మద్దతు కోరిన కవిత... బీసీ ఉద్యమానికి మద్దతిస్తాం....
### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య....





సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలనీ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అంశం పై ఆదివారం రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మద్దతు కోరుతూ విద్యానగర్ లోని ఆయన నివాసం లో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్,బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజా ఉద్యమాలే శరణ్యమని తెలిపారు. అందుకోసమే ఆర్. కృష్ణయ్య మద్దతు కొరడానికి వచ్చామని తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు దిశగా ఎవరు ముందుకొచ్చినా బీసీ ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు సామాజిక సంఘాలు మద్దతు ఇవ్వాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని, బిల్లులు పాస్ చేశారన్న మాటలు చెబుతున్నారు కానీ అమలు చేసే ప్రయత్నం లేదని పేర్కొన్నారు. అంతేకాక కవిత బీసీ కాకపోయినా బీసీల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. బీసీలు ఇప్పుడు మౌనం వహిస్తే ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ కూడా కోల్పోవాల్సి వస్తుందన్నారు. 75 ఏళ్లుగా బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని ఎదుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఉద్యమం ద్వారానే హక్కుల శరణ్యమని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ నాయకులు, జాగృతి నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రం తెలుగు రాష్ట్రాల నీటి వాటాన్ని పంపిణీ చేయాలి

## తెలంగాణ సోషల్ ఫౌండేషన్



సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన నీటి వాటాల్ని పంపిణీ చేయాలనీ పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్లింగంపల్లి లోని సుందర విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సోషల్ ఫౌండేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో తెలంగాణ జల వనరులు, వ్యవసాయం, నాడు నేడు రేపు అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, టిఎస్ఎఫ్ చైర్మన్ ఒంటెద్దు నరసింహారెడ్డి లు హాజరై మాట్లాడారు. గతంలో తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా చంద్రబాబు రాసిన లేఖలను ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన నీటి వాటా నీ పంపిణీ చేయాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణకు జీవన జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టుకు ఉతారుగా భాగమైన నీటిగడ్డ బ్యారేజ్ని, పొంగిన రెండు పిల్లర్లను తక్షణమే మరమ్మతులు చేయాలన్నారు. రైతుల ఆత్మహత్యలను నివారించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. రైతంగంపై అక్రమ అరెస్టులు ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి రంగ నిపుణులు శ్రీధర్ రావు దేశ్పాండే, ప్రముఖ పాత్రికేయులు పరంకుశం వేణుగోపాల్ స్వామి, విశ్రాంత ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తన్నీరు వెంకటేశం పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ అంటేనే ఒక నమ్మకం... ఒక గొప్ప విశ్వాసం ..సేవకు ప్రతి రూపం

### ::: కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– వాసవి క్లబ్ అంటేనే ఒక నమ్మకం... ఒక గొప్ప విశ్వాసం ..సేవకు ప్రతి రూపం అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, తెలుగు తేజం బండి సంజయ్ అన్నారు. ఆదివారం నాడు కరీంనగర్ లోని మైత్రి హెూటల్ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ,ఇతర నేతల సమక్షంలో శ్రీ బండి సంజయ్ వి.సి. ఐ. కి సంబంధించిన మూడు కార్యక్రమాలను అందరి కరతాళ ధ్వనుల మధ్య ప్రారంభించారు. జూలై లో జరుగబోయే మిడ్ కాన్ 2025 పిన్, 9 నగరాలలో అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన, భారత రక్షక దళాలకు కోటి రూపాయల ఫండ్ పథకాలను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. జాతీయ జెండా,డిఫెన్స్ ఫండ్ ల గురించి కేంద్ర మంత్రికి ఇరుకుల్ల రామకృష్ణ వివరించగా ఆయన వి.సి.ఐ .అభినందించారు. భవిష్యత్ కార్యక్రమాలకు తన సహాయ,సహకారాలు ఉంటాయని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ.ఇ.సి ఆఫీసర్స్ ఇతర నేతలు ,వాసవియన్లు 150 మంది వరకు పాల్గొన్నారు.



**భారతీయ యువ మోర్చా మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.**



# భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ పై చేసిన దాడులపై ప్రజలందరూ గర్వించారు

### ::: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

కూకట్ పల్లిబీ జూన్ 22(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని తిరిగి తన స్వగృహానికి చేరుకున్న సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైనికుడుగా క్రియాశీలక పాత్ర పోషినందుకు అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్, వారి కుటుంబ సభ్యులను అభినదించి, సన్మానించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాపోలు శ్రీనివాస్ భాగ్య దంపతుల ప్రథమ పుత్రుడు సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైన్యంలో పని చేస్తూ భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొని 140 కోట్ల భారతీయుల కోసం చేసిన పోరాటంలో తన ధైర్య సాహసాలను మరవలేమని అన్నారు. ఉగ్రవాదులను ప్రేరిపిస్తున్న పాకిస్తాన్ కు బుద్ధి చెప్పేందుకు భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఆ దేశం పై చేసిన దాడులపై దేశ ప్రజలందరూ గర్వించారనన్నారు. భారత సైనికులు తమ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని, సిందూర్ సైన్యానికి సెల్యూట్ అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రవి గౌడ్, మధుమోహన్, హేమంత్, మధుమోహన్, జిల్లా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, సోను, సత్తి గౌడ్, ప్రశాంత్, శ్రీనివాస్, ఆర్ఎం సురేష్, మనోజ్, రవి ముదిరాజ్, అనిల్, సత్య పాల్, తుకారం, రవి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాయిస్ టుడే
సోమవారం,
జూన్ 23, 2025



## అనారోగ్యంతో ఉన్న చిరుమర్తి సోమయ్య ను టిపిసిసి స్పోక్ పర్సన్ సామ రాంమోహన్ రెడ్డి పరామర్శ

కూకట్ పల్లి :జూన్ 22(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో గత కొంత కాలంగా కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు తండ్రి చిరుమర్తి సోమయ్య ను ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్, టిపిసిసి స్పోక్ పర్సన్ సామ రాంమోహన్ రెడ్డి పరామర్శించారు. సోమయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని రామ్మోహన్ రెడ్డి వైద్యులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సోమయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.



## విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని శ్రీశైలం వరకు కారు, బైకు ర్యాలీ

### ప్రారంభించిన ఎమ్మెల్సీ మధుసూదనాచారి, కుందారం గణేష్ చారి, హేమా జిల్లోజు

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం విశ్వకర్మ యువత ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం నుండి శ్రీశైలం వరకు బైక్ కారు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే హేమా జిల్లోజు హాజరై జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకొని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు 1000 కోట్లు రిలీజ్ చేసి పాలకమండలి ని నియమించాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా అవకాశాలు దక్కడం లేదని వెంటనే నామినేటెడ్ పోస్టుల్లో విశ్వకర్మలకు అవకాశం ఇవ్వాలని కోరారు.విశ్వకర్మ యువతకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సమాజానికి సేవలు అందించిన విశ్వబ్రాహ్మణులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చి ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, సరస్వతీ పీఠాధిపతులు శ్రీకాంత్ స్వామి, శంకరాచారి, రాఘవాచారి, బ్రహ్మచారి, జగన్నాథం, మహేష్, శ్రీపాద నరేష్, శ్రీనివాస్, లింగాచారి, దయాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## అక్షరాభ్యాసాలు గుడిలో కాదు బడిలో చేయించుకోవాలి

### ఓయూ ఆర్ట్స్ కళాశాలలో అక్షరాభ్యాసం చేయించిన రఘు మధులత దంపతులు....

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): అక్షరాభ్యాసాలు గుడిలో కాదు,బడిలో చేయించుకోవాలి. ఎవరైనా సరే అక్షరాలు నేర్చుకోవడం ఎక్కడ అంటే గురువు దగ్గర, ఎక్కడ అంటే విద్యాలయం అంటారు.సమాజంలో చదువు వచ్చిన వారు చాలామంది ఉన్నప్పుడు వారి చేత చదువు, అక్షరాలు నేర్పిస్తే సరిపోతుంది. అక్షరాలు పెట్టించి దిద్దిస్తే సరిపోతుంది. కాబట్టి ప్రతి గ్రామంలో, ప్రతి చోట అందుబాటులో ఉన్న ఎవరి చేతనైనా అక్షరాభ్యాసం చేయించుకోవచ్చు అని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రో.కాశీం తెలిపారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలలో రఘు, మధుమిత దంపతుల కుమార్తె ప్రాణహితకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రో.కాశీం చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రో. కాశీం మాట్లాడుతూ అంబేద్కర్, ఫూలే, కారల్ మార్క్స్ లాంటి మహనీయుల అక్షరాభ్యాసాలు గుడిలో జరగలేదు,బడిలోనే జరిగాయి. కనుక అక్షరాభ్యాసం ఎక్కడ జరిగింది దాన్నిబట్టి మన చదువు ఉండదు, మన పిల్లల భవిష్యత్తు ఉండదు.రేపు వారి చుట్టూ ఉండే వాతావరణం, చుట్టూ ఉండే సామాజిక నిర్మాణం, నేర్పే చదువు, ఉపాధ్యాయులను బట్టి వాళ్ళ చదువు ఉంటుంది అన్నారు. నాతో ఇంత మంచి కార్యక్రమం చేయించిన రఘు, మధులత దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు.వారి కుమార్తె పేరు ప్రాణహిత అని పెట్టడం చాలా అభినందనీయం. పేరులో ఏముంది అంటారు, కానీ పేరులో భావజాలం ఉంటుంది, పేరులో భాష ఉంటుంది, పేరులో వ్యక్తీకరణ ఉంటుంది, కనుక ఒక ప్రకృతి సంబంధమైన పేరు పెట్టడం పిల్లలకు అవసరం. పిల్లలు పసివయసులో ఉంటారు కనుక వారు ఆలోచించడానికి పేరు కూడా ఒక ప్రధానమైన భాగం అవుతుంది అని తెలిపారు.





## రాష్ట్ర క్యాబినెట్‌లో మున్నూరు కాపుల ఆత్మగౌరవం పిలుపే దిశగా హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడుదాం

### రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్

### మరోసారి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఎన్నిక

హైదరాబాద్ బీ జూన్ 22(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్రంలోని మున్నూరు కాపులందరు ఐక్యతతో సంఘటితంగా ముందుకు సాగాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. ఈ నేపథ్యంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నిక, నియామకపత్రాలను సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆదివారం పంపిణీ చేశారు. ఈ క్రమంలో తెలంగాణలోని 33 జిల్లాల కార్యవర్గం తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ దేవయ్య పటేల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధికి శక్తివంచనా లేకుండా కృషి చేశానన్నారు. రాష్ట్రంలో సుమారు 40లక్షలకు పైగా జనాభా కలిగిన మున్నూరు కాపులు ఉన్నారని, కాని సమగ్ర కులగణనలో మున్నూరు కాపులను ఐదో స్థానంలో పడేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పదవులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవనం కోసం రూ.500 కోట్ల విలువైన భూమిని అప్పగించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని కొందరు ట్రస్ట్ పేరు చెప్పుకుని తమ ఆదీనంలో పెట్టుకున్నార న్నారు. అక్కడ బహుళాంస్థుల భవనం నిర్మించి పేద విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ నిర్మాణంతో పాటు ఆస్పత్రి ఏర్పాటు చేయాలన్నది తన సంకల్పమన్నారు. కానీ రాష్ట్ర అపెక్స్ కమిటీ తనకు సహకరించలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేబినేట్లో మంత్రి పదవీ ఇవ్వకపోగా, మున్నూరు కాపుల సంక్షేమానికి బడ్జెట్లో కేవలం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. మున్నూరు కాపులు సంఘటితంగా ప్రభుత్వంతో కొట్లాడి



హక్కులు సాదించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 33 జిల్లాల కార్యవర్గం తనను మరో సారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్నికలకు ముందే మున్నూరు కాపు రాష్ట్ర కౌన్సిల్ ను ఏర్పాటు చేసి ప్రతి పార్టీ నుంచి ఒకరిని సభ్యుడిని నియమిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికైన బాదినేని రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జేవీఆర్, గ్రేటర్ హైదరాబాద్ నగర అధ్యక్షునిగా ఆర్వీ మహేందర్ కుమార్ తో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## పాలకుల నిర్లక్ష్యం అధ్యాపకుల కొరతతో నెహ్రూ బాలభవన్ అధ్వానస్థితి

### తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు....



సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పాలకుల నిర్లక్ష్యం అధ్యాపకుల కొరత తో నెహ్రూ బాల భవన్ అద్వాన స్థితి లో వుందని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జవహర్ లాల్ నెహ్రూ స్వయంగా స్థాపించిన బాల భవన్ 1966 జూన్ 23న పబ్లిక్ గార్డెన్ లోని జవహర్ బాల భవన్ ప్రారంభించి నేటికీ 60 సంవత్సరాలు అయిన సందర్భంగా బాల భవన్ లను అధ్యయనం చేసి పరిశోధించిన అంశాల పై టి పి ఎస్ కే హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిపిఎస్కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ.వివిధ రంగాల్లో బాలల సృజనలో పరుగులు తీయించాల్సిన బాలభవన్ లు అధ్యాపకుల కొరతతో అధ్వాన్న స్థితిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి అని తెలిపారు.తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్వయంగా తెలంగాణలో 10 బాల భవన్ లు 9 బాల కేంద్రాలున్నాయని అన్నారు. పిల్లల భవిష్యత్తును ఫణంగా పెట్టి, పని లేకుండా జీతాలు తీసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారనీ, డిప్యూటేషన్ నుండి వచ్చి బాల భవన్ లో తిష్ట వేసి ఏ విధమైన పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నారనీ, వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జవహర్ బాలభవన్ లు ఎందుకిలా మారింది ? అసలు ఏం జరుగుతుంది ? విద్యా శాఖకు కనీస పట్టిం పైన ఉందా.. ? అని ప్రశ్నించారు. నిరుపేద పిల్లల మానసిక వికాసానికి ఉపయోగపడాలని సదుద్దేశంతో జవాహర్ బాల భవన్ ను స్థాపిస్తే... లక్షలాదిమంది సృజనాత్మకతను వెలికి తీసి పిల్లలకు మనోధైర్యాన్ని అందించాల్సిన బాల భవన్లు ఇప్పుడు పాలకుల ఉదాసీనతకు శాపంగా మారాయనీ అన్నారు. పర్మనెంట్ డైరెక్టర్ లేరనీ, పిల్లల గురించి ఆలోచించే తీరిక వారికి లేదనీ పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. కొంతమంది ఉన్నతాధికారులకు ఉపాధి హామీ పథకం గా మారిందనీ, వీరు చెప్పిందే వేదం గా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇక తిన్నంత తినోచ్చు అడ్డు లేదనీ ఇక్కడ ఆటలు లేవు పాట లేవు కళలు లేవు నాట్యం లేదు మృదంగం లేదు కానీ 15 మంది ఉంటారు ఏమి చేస్తారో తెలియదు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి పిల్లలు తల్లిదండ్రులతో కళకళ లాడే బాల భవన్ బూజు దులిపే మనుషులు లేక వెలవెల పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు ఉంది డ్రైవర్ లేడు సైన్సు ల్యాబ్ ఉంది సైన్స్ టిచర్ లేడు విశాలమైన గదులున్నాయి కానీ అధ్యాపకుల లేరు మూడంతస్తుల భవనాలు చుట్టూ చెట్లు అద్భుతమైన వాతావరణం అయినా ఆటలు లేవు పాటలు లేవు, బాలలే లేని బాల భవన్ లు స్థితి పైన తెలంగాణ విద్యాశాఖ సమగ్ర విచారణ జరపాలి అని డిమాండ్ చేశారు. 11 ఏళ్లుగా తెలంగాణ లో ఇద్దరు ముఖ్యమంత్రులు మారినా ఇద్దరు విద్యాశాఖ మంత్రులు గజ ఈతగాళ్లు కానీ గజం కదలలేదు ఎందుకు? విద్య ను భావి భారత పౌరుల పట్ల నిర్లక్ష్యం కనబడుతుందని అన్నారు .మోడీ నడుపుతున్న నేషనల్ బాల భవన్ లు కూడా అతడి కంటే ఘనుడు ఆచంట మల్లన్న చందంగా తయారైంది పిల్లలు మహిళలు పౌష్టికాహార లేమి వల్ల 50 శాతం అవస్తలు పడుతుంటే యోగా యొక్కటే సర్వరోగ నివారిణి అంటున్నారని అన్నారు, ఇది ముమ్మాటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాప్యం నిర్లక్ష్యం కారణం అని అన్నారు. జానపద వృత్తి కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మురళీధర్ దేశ్పాండే మాట్లాడుతూ. ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం అందుబాటులోకి లేక పోవడానికి కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో ఉన్న జవహర్ బాల భవన్ లు వెంటనే పునరుద్ధరించి నిరుపేద పిల్లలకు ఉపయోగ పడేలా నిభందనలు రూపకల్పన చేయాలని కోరారు .ఓటు హక్కు లేని పిల్లలే కాదా... అని అనుకుంటున్నరో... పిడుగులు గా పాలకులను మార్చిన చరిత్ర ఉంది అని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం నాయకులు పొన్నం రాజయ్య, మహేష్ దుర్గే విజ్ఞాన దర్శిని జీవన్ ఆనంద్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తుల అభివృద్ధి, సంక్షేమానికి సహకారం అందించేందుకు కృషి చేస్తా

### టీపీపీసీ ఉపాధ్యక్షుడు పటోళ్ల సంగమేశ్వర్

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తుల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించేందుకు సీఎం రేవంత్రెడ్డి ద్వారా కృషి చేస్తానని టీపీపీసీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్ పేర్కొన్నారు. టీపీపీసీ ఉపాధ్యక్షుడుగా నియమిత లైన పట్లోళ్ల సంగమేశ్వర్కు రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాయత్, లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి పాటుపడుతూనే కాంగ్రెస్ పార్టీకి తనవంతు సేవలందించడం జరిగిందన్నారు. సంఘం సమస్యలను సీఎం రేవంత్రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, ఎంపీ సురేష్ షట్కర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయ లకుండా పనిచేస్తానన్నారు. పదవి ఇచ్చినందుకు పార్టీ అధిష్టానానికి రుణపడి ఉంటానన్నారు.



ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్ అధ్యక్షత వహించగా రాచప్ప, సెంట్రల్ కమిటీ సభ్యులు శెట్టి శివ, యువజన సంఘం కార్యదర్శి పటోళ్ల భరత్, ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, మహిళ అధ్యక్షురాలు ఆశ్వి ని నగర అధ్యక్షుడు శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల కష్టార్జితాన్ని కార్పొరేట్ల పరం చేయవద్దు

## సార్వత్రిక సమ్మెలో పెన్షనర్లు పాల్గొనాలి....

## సెక్రటరీ జనరల్, ఏఐఎస్ జిఇఎఫ్ శ్రీకుమార్....

## టాప్రా భవన ప్రారంభోత్సవము...



సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగుల కష్టార్జితాన్ని పెన్షన్ నిధులను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం డిఫైండ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తెచ్చిందని, దానికి యూపీఎస్ అని పేరు పెట్టినా, కొత్తగా చేరిన ప్రయోజనం ఏమీ లేదని ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ శ్రీకుమార్ అన్నారు. గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) స్వంత కార్యాలయ భవన ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఒక వైపు ఉద్యోగులు, పెన్షనర్లు పాత పెన్షన్ విధానం కొరకు పోరాడుతుంటే, ఉన్న పెన్షన్ ని కూడ వేతన సవరణ చేసినప్పుడు సవరించకుండా ఉండేందుకు, కరువు భత్యం పెన్షనర్లకు చెల్లించకుండా ఉండే అధికారాల కోసం చట్టాలను తయారు చేసి ఉద్యోగుల కష్టార్జితాన్ని కార్పొరేటర్ల పరం చేయవద్దని డిమాండ్ చేశారు. ఏఐసీసీ ఇపిఎఫ్ పీఏ జనరల్ సెక్రటరీ అతుల్ దిగే మాట్లాడుతూ..పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో పెన్షనర్లు కూడ పాల్గొనాలని పిలుపునిచ్చారు. పెన్షనర్లు గౌరవంగా బతికేందుకు కనీసం నెలకు రూ9వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. పెన్షనర్లు తమ సమస్యలను చెప్పుకునేందుకు గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని టాప్రా జనరల్ సెక్రటరీ పి.కృష్ణమూర్తి పేర్కొన్నారు. అధ్యక్షులు పి.నారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎం.జనార్ధన్ రెడ్డి, వీరయ్య,సీతారామ్, నర్సిరెడ్డి,ప్రభాకర్ నాయర్, ఎమ్ఎన్ రెడ్డి,ఆంజనేయులు పాల్గొన్నారు.

# మాలల అభ్యున్నతికి నా వంతు కృషి చేస్తా :-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

## మాలల సంక్షేమ సంఘం మొదటి అంతస్తు భవనాన్ని నిర్మిస్తాం :- ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిలుక నగర్ మాల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు. చిల్కానగర్ డివిజన్ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.దివంగత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే గారు అన్నారు.అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మాల సంక్షేమ సంఘం మొదటి అంతస్తు భవనాన్ని వీలైనంత త్వరలో పూర్తి చేస్తానని,భవనానికి మంచినీళ్ళ సదుపాయం, సంఘం భవనానికి అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని తొలగించే ఏర్పాటు , సంఘం భవనంలో నూతన టాయిలెట్స్ ఏర్పాటు కూడా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన మాల సంఘం అధ్యక్షులు మాస శేఖర్, ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్,నూతన కార్యవర్గ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## సీతా రామ కళ్యాణ మహోత్సవం మరియు ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జూన్ 22(వాయిస్ టుడే) : మేడ్చల్ మండలం రాజ్ బొల్లారంలోని శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం మరియు ఆలయ 4వ వార్షికోత్సవ ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం మరియు ఆలయ వార్షిక ఉత్సవాలలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మహేష్, ఆలయ కమిటీ చైర్మన్ బాలగారి రాము, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, నాయకులు సుదర్శన్, పిల్లి లక్ష్మీనారాయణ, రాజబాబు, వెంకటేష్, మండల శ్రీనివాస్, ఆకుల అశోక్, రాజేష్, కృష్ణ, రాములు, వెంకటేష్, సాయి బాబా, ఆంజనేయులు, భిక్షపతి, రాజు మరియు స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల డివిజన్ వైష్ణవి ఎంక్లేవ్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రంగు వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్,జనరల్ సెక్రెటరీ %వీూ=% చంద్ర శేఖర్, ట్రెజరర్ రాకేష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

### ::: రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని 3వార్డు లక్ష్మీపురం ,17 వార్డు శాస్త్రినగర్,18 వార్డు గాంధీ నగర్ లో 32 లక్షలతో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు మరియు సీసీ కల్వర్టుల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణం రాజన్న ఆలయం రెండు కళ్ళలలగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. 52 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు రోడ్డు విస్తరణ విప్ నాయకత్వంలో ముందు అడుగు పడినట్లు తెలిపారు. ఇప్పటికే వందల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఆశీర్వాదాలు అందజేయాలని పేర్కొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 22(వైయస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దర్శనంలో భాగంగా దేవస్థానం ఆవరణలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సాయికుమార్ రెడ్డి కి 60,000/-, కర్ణాక మని కి 34,000/-, లలిత భాటి కు 44,000/-, సుభాద్రకు 60,000/-, ముత్యాపాగ కవితకు 40,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు... అనంతరం నియోజకవర్గం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా నిలుస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అభివృద్ధి జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ఆఫ్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## ఎంపీ ఈటలకు 12 కిలోల డ్రైఫ్రూట్ లడ్డూ బహుకరణ

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): 11 ఏండ్ల నరేంద్ర మోదీ బీజేపీ పాలన పూర్తయిన సందర్భంతో పాటు ఎంపీ ఈటల రాజేందర్ విజయసంకల్ప యాత్ర పూర్తయి ఒక సంవత్సరం గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ లో అట్టహాసంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, సీనియర్ బీజేపీ నేత ఈటల రాజేందర్ కు మారేడ్ పల్లి కి చెందిన సీనియర్ నాయకులు ఎన్.నాగభూషణం ప్రత్యేకంగా డ్రైఫ్రూట్స్ తో తయారు చేసిన 12 కిలోల డ్రైఫ్రూట్స్ లడ్డూను బహుకరించారు. ఎంపీ ఈటల రాజేందర్ ను నాగభూషణం సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ జేవీ నర్సింగ్ రావు, కంటోన్మెంట్ కన్వీనర్ విజయానంద్,నాయకులు బీఎన్ శ్రీనివాస్,సచిన్,రాజ్ మల్లేశ్,జగన్, కంటోన్మెంట్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ ప్రోత్సాహం...

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రామ్‌గోపాల్‌పేట కాపు సంఘం ఆధ్వర్యంలో 126 మంది మున్నూరు కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఆదివారం అందజేశారు. రాంగోపాల్ పేట్ ఉన్న కాపు సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎంబీబీఎస్, బీటెక్, డిగ్రీ, ఇంటర్, స్కూల్ విద్యార్థులకు ?8.50 లక్షల స్కాలర్షిప్లను అందజేశారు. ఎంబిబిఎస్ స్టూడెంట్స్ కు రూ.15 వేలు, బిటెక్ వారికి ?10,000, డిగ్రీ స్టూడెంట్స్ కు ?8 వేలు, ఇంటర్ వారికి ?5000, స్కూల్ విద్యార్థులకు ? 3000 చొప్పున స్కాలర్షిప్లను అందజేశారు. వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ మంది విద్యార్థినీ విద్యార్థులకు కు స్కాలర్షిప్లను అందజేస్తామని జనరల్ సెక్రటరీ గున్నాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు హరిదాస్ కిషన్, ముఖ్యఅతిథి సుధాం పాండు, జనరల్ సెక్రెటరీ గున్నాల శ్రీనివాసరావు, కోశాధికారి అన్నం మనోజ్, ట్రస్టీ ప్రొఫెసర్ ఎంఆర్ వెంకట్రావు, తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాయి శత జయంతి ఉత్సవాలు

### సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమీష్ పాండ్య

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీసత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమీష్ పాండ్య తెలిపారు. ఆది వారం నల్లకుంట లోని శివం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శతజయంతి ఉత్సవాల సన్నాహక కార్యక్రమం వివరాలను ఆయన మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురంలోని పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఈ ఏడాది నవంబర్ 15వ తేదీ నుంచి 24వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పలు కార్యక్ర మాలను నిర్వహి స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా శివంలో ఈనెల 21, 22 తేదీలలో వివిధ రా ష్ట్రాలకు చెందిన అధ్యక్షుల సమావేశం నిర్వహించామన్నారు. ఈ ఉత్సవాలకు దేశ, విదేశాల నుంచి సుమారు 15 లక్షల మంది భక్తులు హాజరవుతారని అందుకు అను గుణంగా భక్తులకు తాత్కాలిక వసతులు, భోజన, మంచినీటి సదుపాయలతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ వేడుకల్లో అంతర్జాతీయ మ్యూజికల్ సింఫనితో పాటు అనేక భక్తి,సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత సంవత్సర కాలం నుంచి భారతదేశ వ్యాప్తంగా అనేక ఆధ్యాత్మిక విద్య, సేవా కార్యక్రమా లు నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో సత్యసాయి సేవా సంస్థల జాతీయ సేవా సమన్వయ కర్త కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ఆర్ శేష సాయి, ఆనంద్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర మైన్స్ కార్మికశాఖ మంత్రి వర్యులు గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ దృశ్యం.**

వాయిస్ టుడే

సోమవారం, జూన్ 23, 2025

## పేద విద్యార్థికి మనం గ్రూప్ చేయూత

### నోటు పుస్తకాలు అందించిన మనం గ్రూప్



శేరిలింగంపల్లి,జూన్ 22 (వాయిస్ టుడే): పాఠశాలలు ప్రారంభమయ్యాయి,ఎంతో మంది పేద తల్లిదండ్రులు పేదరికంతో వారి పిల్లలకు నోటు పుస్తకాలు కొని ఇవ్వలేని పరిస్థితులలో ఉన్నారు. అలాంటి వారికి చేయూత అందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని భీహెచ్ఈఎల్ మనం గ్రూప్ అడ్మిన్ సురేందర్ అన్నారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థికి నోటుపుస్తకాల కోసం బాద పడుతున్న ఓ తండ్రి బాదను అర్థంచేసుకుని మనం గ్రూపు ముందుకు వచ్చింది.విద్యార్థికీ కావలసిన నోటు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్బంగ మనం గ్రూప్ అడ్మిన్ మాట్లాడుతూ ఉద్యోగులు తమకు తోచిన విదంగ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మానవత్వంతో ముందుకు రావాలని పిలుపు ఇచ్చినారు.



## హీరో విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు!

శేరిలింగంపల్లి,జూన్ 22 (వాయిస్ టుడే): హీరో విజయ్ దేవరకొండపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 26వ తేదీన రాయదుర్గం జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ వేడుకలో విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ గిరిజనులను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు గిరిజనులను అవమానపరిచేలా ఉన్నాయని గిరిజన సంఘం నాయకుడు అశోక్ కుమార్ రాథోడ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయ్ దేవరకొండపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు. ఈమేరకు మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**అంబర్ పేట్: జూన్ 22బీ(వాయిస్ టూ డే) అంబర్పేట్ డివిజన్ పటేల్ నగర్ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో సనాతన ధర్మాన్ని కాపాడేందుకు,ప్రతి శనివారం దాదాపు 300 పైచిలుకు పిల్లలు భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తుంటారు, యశ్వంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావ్య కిషన్ రెడ్డి పాల్గొని చిన్నారుల హనుమాన్ చాలీసా పారాయణం చూసి తిలకించి అనంతరం ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్కూల్ బ్యాగులు విద్యార్థులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్ రావు,ఆనంద్ గౌడ్,బిక్షపతి,నరేష్ గౌడ్, నాగరాజ్,అనిల్, శ్రీకాంత్,శ్రీనివాస్ యాదవ్,ఈశ్వర్, తిరుపతి గుప్తా , సరోజిని,ఎస్.ఎస్. రెడ్డి, అజయ్,వెంకట్, కిషోర్ యాదవ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.**



## వికసిత్ భారత్ సంకల్ప సభకు బయల్దేరిన చిలుకానగర్ డివిజన్ నాయకులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- వికసిత్ భారత్ అమృత కాలం %-% సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం పట్ల నిబద్ధతతో భారతదేశ ప్రగతికి మూలస్తంభంగా నిలిచిన శ్రీ నరేంద్ర మోదీ 11 ఏళ్ల సుపరిపాలన, అలాగే మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులుగా ఈటెల రాజేందర్ చేపట్టిన ఏడాది ప్రస్థానం సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప సభలో పాల్గొని విజయవంతం చేయడం కోసం ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ చిలుకానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కార్యాచరణలను ప్రజల్లోకి చేర్చే ఉద్దేశంతో నిర్వహించబడుతున్న ఈ ఎగ్జిబిషన్ సభను మల్కాజ్‌గిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శామీర్పేట్ చంద్రయ్య,ఆలె నరేంద్ర,బోడ విద్యాసాగర్,తిరుపతి సత్యనారాయణ,దర్గ కృష్ణ, ఓర్సు శేఖర్,జెర్రిపోతుల బాలకిషన్, చోటేమియా, వాసు, లక్ష్మణ్,శివకోటి,శ్రీరామ్,మహేష్,చరణ్,మోహన్,వీర లతో పాటు పలువురు కార్యకర్తలు తరలి వెళ్ళారు.

# ప్రతి ఇల్లు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి: జంగా

### మైదానం ఉంటేనే కళాశాలలకు అనుమతి ఇవ్వాలి

### ప్రతి పాఠశాలలో పిఇటిలను నియమించాలి.. ఉత్సాహంగా ఒలింపిక్ డే రన్

హనుమకొండ, వాయిస్ టుడే: ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తుల బదులు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చేందుకు ప్రతి ఇల్లు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా ఒలింపిక అసోసియేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన 39వ ఒలింపిక్ డే రన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాఘవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆకర్షితులయ్యేందుకు పాఠశాల దశ కీలకమని.. దురదృష్టవశాత్తు అన్ని పాఠశాలలు, కళాశాలలకు కనీస మైదానాలు లేకపోవడం శోచనీయమన్నారు. మైదానాలు ఉన్న విద్యాసంస్థలకు మాత్రమే అనుమతిస్తూ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తప్పనిసరిగా నియమించుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరనున్నట్లు రాఘవరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్లక్ష్యానికి గురి చేసిందని, స్వతహాగా క్రీడాకారుడైన సీఎం నేతృత్వంలో క్రీడాకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ ఒలంపిక్ సృష్టికర్త క్యుబర్టీన్ అందించిన ఒలింపిక్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలన్నారు. ఒలంపిక్ ఆవిర్భావం, క్రమానుగతంగా వచ్చిన మార్పులను వివరించారు. ఒలింపిక్ స్ఫూర్తితోనే దేశాల మధ్య రాచరిక ఆధిపత్యం బదులు స్నేహ సౌభ్రాతృత్వం వెల్లువిరిసిందన్నారు. ఆస్తులు వెంబడి పరిగెడితే ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని జీవిత చరమాంకంలో సంపాదించిన డబ్బులు ఆసుపత్రులకు ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు.ఈ విధానాన్ని రూపుమాపేందుకు సర్వత్ర ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలోని అన్ని క్రీడా సంఘాల సహకారంతో ప్రతి ఏడాది నగరంలో ఒలింపిక్ డే రన్ విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో క్రీడా మౌళిక సదుపాయాలలో జిల్లా



గణనీయ అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. వేసవి క్రీడా శిక్షణలో పొందిన స్ఫూర్తితో నిత్యం స్టేడియంకి వచ్చే క్రీడాకారులు,తల్లిదండ్రుల సంఖ్య పెరగడం సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా కాళోజీ కూడలిలో ఒలింపిక్ డే రన్ ను జంగా రాఘవరెడ్డి, అజిజ్ ఖాన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వివిధ క్రీడ సంఘాల బాధ్యులు సారంగపాణి, ఎస్. పవన్ కుమార్, పి.రమేష్ రెడ్డి, తోట శ్యాం ప్రసాద్, మహ్మద్ కరీం, సృజన్ కాంత్, బిన్ని లక్ష్మణ్, రామప్ప స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, వాకర్స్ క్రీడాకారులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలపై పిచ్చిపిచ్చి కూతలు కూస్తే నాలుక చీరేస్తాం

**పలు పోలీస్ స్టేషన్లలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు..**

**పెళ్ళాం, బిడ్డలను అడ్డుపెట్టుకొని బెదిరించి ఓట్లు వేయించుకున్నావు**

**కేసీఆర్, కేటీఆర్, హరీష్‌ల బూట్లు నాకుతూ పిచ్చికుక్కల మొరుగుతున్నావు**

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై యూత్ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వర్దన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మీద మరల అనుచిత వ్యాఖ్యలు చేసి పిచ్చిపిచ్చి కూతలు కూస్తే నాలుక చీరేస్తాం ఖబడ్దార్ అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. క్వారీ యజమాని కట్టా మనోజ్ రెడ్డి ని డబ్బులు ఇవ్వాలని బెదిరించిన కేసులో అరెస్టు చేసిన సమయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే.ఆర్ నాగరాజు ల మీద వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పలు పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పెళ్ళాం, బిడ్డలను అడ్డుపెట్టుకొని నాకు ఓట్లు వేయకుంటే మరుసటిరోజే చచ్చిపోతా అని.. శవయాత్రకు రావాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను బెదిరించి ఓట్లు వేయించుకున్న పాడి కౌశిక్ రెడ్డి నీకు సిగ్గు అనిపిస్తే లేదా అని ప్రశ్నించారు. దొరల బుట్ కాలు నాకెటోడ కుక్క లెక్క అరుస్తాన్నావ్.. కులం జోలికి వస్తే తోలు వలుస్తామని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి నీవు ఎద్దు పెరిగినట్టు పెరిగినావు గానీ నీకు బుద్ధి అయితే పెరగలేదని.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు బూట్లు నాకుతూ బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి వస్తదని కలలు కంటూ పిచ్చికుక్కల మొరుగుతున్నావని ఎద్దేవా చేశారు. దళిత జాతిలో పుట్టి పోలీస్ శాఖలో ఎస్సై నుంచి పోలీస్ కమిషనర్ (సిపీ) వరకు ఎదిగిన ఎమ్మెల్యే నాగరాజు చరిష్మా ఏంటి అనేది నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ పాలకులు చేయని పనులు చేసి ప్రజలకు ఆసరాగా నిలుస్తున్న వ్యక్తి మీద అసత్య ప్రచారం చేయడానికి శరం అనిపిస్తా లేదా కౌశిక్ రెడ్డి అని ప్రశ్నించారు క్వారీ యజమాని మనోజ్ రెడ్డి ని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేసి నీచమైన మాటలు మాట్లాడే దొంగవి నువ్వు అని, ఆధారాలతో దొరికిన గజదొంగవి నువ్వు మైకుల ముందు ఏది పడితే అది మాట్లాడి ఒక ఎమ్మెల్యేవి అని మర్చిపోయి వీధి కుక్కల ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్యేల మీద తప్పుడు ప్రచారం చేస్తున్నావని ఆగ్రహించారు. కౌశిక్ రెడ్డి నువ్వు ఏం చేశావో మేము ఆధారాలతో బయటపెడతాం.. బహిరంగ చర్చకు నువ్వు సిద్ధమా అని నాయకులు సవాల్ విసిరారు. ఫిర్యాదుచేసిన వారిలో నాయకులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, వస్కుల శ్రీనివాస్, కర్ర హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# స్ఫూర్తినిచ్చిన “సండే బ్రిక్స్ ఛాలెంజ్” - ఐక్యతతో విజయవంతం






భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 22 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించిన “సండే బ్రిక్స్ ఛాలెంజ్” విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువత వారి ఉత్సాహంతో అందరినీ ఛాంపియన్స్ గా గుర్తించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సెషన్ ప్రారంభానికి ముందే పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి. పోటీలో పాల్గొనేవారికి అవీ సులభంగా అందేలా ప్లాన్ చేయడమైంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపట్టబడింది. ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి. ఆరుగురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై 168 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఒక్కో మిషన్ దగ్గర ఒక డిపిఎం /ఉద్యోగిని ఇన్‌చార్జ్‌గా నియమించి వారిని మార్గనిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు. వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ ం “ఎలా చేస్తున్నారు? ఇంకా మెరుగుగా ఎలా చేయాలో” సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్‌గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన సి ఎస్ సి బినిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు. చివరగా పోటీలో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ ం టీ షర్టు క్యాప్‌లు కలెక్టర్ అందజేశారు. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులూ వర్క్‌షాప్‌లో నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నారు. రెండవ సెషన్‌లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం, నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ ం ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు. వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు ఈ టెక్నిక్‌ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్ గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈ సెషన్‌లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు. అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, డిఆర్డిఏ, మెప్మా బృందాలు, మున్సిపాలిటీ సిబ్బంది, ఉద్యోగులు స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చని స్పష్టంచేశారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపిన హుజూర్ నగర్ బిఆర్ఎస్ నేతలు

హుజూర్ నగర్ జూన్ 22 ( వాయిస్ టుడే ప్రతినిధి) : గత నెల27 న అమెరిక పర్యటనకు బయలుదేరి వెళ్లిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి సూర్యాపేట శా సనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా అమెరికాలోని డల్లాస్లో పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథులు గా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు కేటీఆర్ తో పాటు హాజరై అనంతరం అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొని అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కు తిరిగి వచ్చిన తర్వాత తొలిసారిగా సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా వారిని కలుసుకుని స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేసిన .... మాజీ జెడ్పిటిసి, హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, హుజూర్ నగర్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, అశోక్ ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నియోజకవర్గం వ్యాప్తంగాలి విజయవంతం చేయడంలో నాయకుల, కార్యకర్తల కృషిని జగదీష్ రెడ్డి అభినందించారని వారు అన్నారు



# భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

## జిల్లా అధికారులకు బాధితుల వినతి



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 22 : తమ తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తు బెదిరింపులకు పాల్పడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భాషిపాక రవికుమార్, సిపిఐ నాయకులపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లోని తమ భూమి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు సన్నీ, ఇజ్రాయిల్ మాట్లాడుతూ తమకు తమ తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన భూమి చదును చేస్తుండగా రవి కమార్ అనే వ్యక్తి దౌర్జన్యంగా తమ భూమి లోకి ప్రవేశించి, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము భూమి పట్టాదారులైన దేవానందం S/o మల్లయ్య వారి కుమారులైన యో హాన్, జానుల వారసులం అన్నారు. గతంలో రవికుమార్ అనే వ్యక్తి ఇట్టి తమ భూమిని చదు ను చేసుకోవాలంటే 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, అవి ఇవ్వకపోవడంతో బెదిరి ంపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటి నిర్మాణం కోసం సాయి కుమార్ అనే వ్యక్తి ద్వారా తాము కంకర ఇసుక పోయించగా, అట్టి వ్యక్తిపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా మాభూమి విషయంలో సిపిఐ నాయకులు బుస్స రవి, మెడిది అశోక్, గుండె బద్రి అనే వ్యక్తులు ఈభూమి ప్రభుత్వానికి చెందినదని, తాము కబ్జా చేస్తున్నామని బెదిరింపులకు పాల్పడుతున్నా అన్నారు. జిల్లా రెవిన్యూ అధికారులు, పోలీసులు తమపై బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు

# కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపి చర్చలకు పిలవాలి

**జూలై 5,6 తేది లలో నిర్వహిస్తున్న జిల్లా మహా సభల ను జయప్రదం చేయండి**

**విజయ సారధి సిపిఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి**




తొర్రూర్ వాయిస్ టూడే జూన్-22 : భారత కమ్యూనిస్ట్ పార్టీ తొర్రూర్ మండల 14 వ మహా సభ అమర జీవి కామ్రేడ్ డొనుక రాజమల్లు గారి ప్రాంగణం వెలకట్ట గ్రామము లో నిర్వ హించడం జరిగింది.ఈ మహాసభ ప్రారంభం లో భారత కమ్యూనిసస్ట్ పార్టీ అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బోగా ఈశ్వరయ్య గారు పతాకావిష్కరణ నిర్వహించడం,జరిగింది.తదనంతరం జరిగిన మండల మహాసభ కు అధ్యక్ష వర్గం గా పేరబోయిన కిరణ్, శ్రీమతి గంధం యాకమ్మ గారి అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది.ఈ మహా సభ కు ముఖ్య అతిథి గా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసారధి గారు మహా సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ.,కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆపరేషన్ వెంటనే ఆపి, నక్సలైట్ ల ను చర్చల కు పిలవాలని డిమాండ్ చేయడం జరిగింది.అలాగే కేంద్ర ప్రభుత్వం వామ పక్ష భావ జాలాన్ని తుద ముట్టించడం కోసం నిర్వహించేదే ఈ ఆపరేషన్ కగార్.దీని తర్వాత అడవుల లో ఉన్న ఖనిజ నిక్షేపాల ను బడా పారిశ్రామికవేత్తల కు అమ్మటం కోసం చేసే ప్రయత్నమే ఇది అని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడ ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ప్రయత్నించాలని,అన్నారు.ముఖ్యం గా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లో వాస్తవ లబ్ధిదారుల కు మాత్రమే ఇల్లు ఇవ్వాలని,అలాగే గత ప్రభుత్వం లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ను కూడ అర్హులైన పేద వాళ్ళకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూభారతి చట్టాన్ని అమలు చేసి,ఎవ్వరైతే భూమి పాస్ బుక్ లు రాకుండా, ఇబ్బందిపడు తున్నారు ,అలాగే ఒకళ్ళ భూమి ఇతరుల పాస్ బుక్ లో నమోదు ఐన దానిని కూడ సరి చేసి,పేద వర్గాల ను ఆదు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు గారు మాట్లాడుతూ.,తొర్రూర్ మండలం లో ప్రస్తుతం ఏడు గ్రామ శాఖ లు ఉన్నాయని,దీనిని మళ్లీ 15 వ మహా సభ వరకు కనీసం 12 గ్రామాలకైనా పార్టీ ని విస్తరింప చేయాలని కోరారు.అలాగే వామ పక్ష పార్టీ ల ఆధ్వర్యం లో గతం లో కొన్ని డిమాండ్ ల,అనగా తొర్రూర్ మండల కేంద్రాల లో నూతనం గా నిర్మించిన సైడ్ కాలువ ల వరకు రోడ్ ను విస్తరింప చేయాలని,వంద పడక ల ఆసుపత్రి ని ప్రజల కు అందుబాటు లో ఉండే విధం గా నిర్మించాలని,సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను,ఏటిఓ ఆఫీస్ ను కూడా మండల కేంద్రం లో ఏర్పాటు చేయాలని,గౌరవ ఎంఎల్ఎ ఇచ్చిన హామీ ని అమలు చేయాలని ఈ సందర్భం గా కోరారు.ఈ కార్యక్రమం లో ఏఐటియుసి గౌరవాధ్యక్షులు ఓమ బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్,సహాయ కార్యదర్శి-పేరుబోయిన.కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఘనపురం లక్ష్మణ్,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు , గూడెల్లి ఎల్లయ్య,అన్ని గ్రామాల కార్యదర్శి లు-బూర్గు యాదగిరిగౌడ్,సహాయ కార్యదర్శి లు పాల్గొన్నారు.అలాగే జూలై 5,6 తేది లలో కురివి లో జరిగే జిల్లా మహాసభ ను విజయ వంతం-చేయాలని,కోరారు.తదనంతరం నూతన కమిటీ ని ఏకగ్రీవం గా ఎన్ను కోవడం జరిగింది.

# అవసరార్థులకు అండగా నిలవాలి



తొర్రూరు, జూన్ 22 వాయిస్ టుడే : సమాజంలో అవసరార్థులకు లయన్స్ క్లబ్ లు అండగా నిలిచి సామాజిక కార్యక్రమాల నిర్వహణతో అందరి ఆదరణ పొందుతుందని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. 2025-2026 సంవత్సరానికి సేవా తరుణి నూతన అధ్యక్షురాలిగా తుమ్మూరు శ్రీదేవి రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కూన పద్మావతి,కోశాధికారి వేముల మంజుల తో పాటు కార్యవర్గ ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న తరుణంలో తొర్రూరులో సేవా తరుణి క్లబ్ పేరున అతివలంత కలిసి ఉత్తమ సేవలు అందిస్తూ ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు సేవ చేయాలన్న ప్రధాన సంకల్పంతో సేవా తరుణి ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమాలు జిల్లాలోనే అనేక క్లబ్ లకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్,జిల్లా గవర్నర్ నిర్దేశించిన కార్యక్రమాలను ఈ ఏడాది నూతన కార్యవర్గం సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ సేవా తరుణి పూర్వ కార్యవర్గాలు నిర్వహించిన కార్యక్రమాల పరంపరను కొనసాగిస్తూ మరింత సేవలను విస్తృత పరుస్తామని చెప్పారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి కనీస విద్యా అవసరాలను తీర్చే దిశగా కార్యచరణ రూపొందించుకొని జిల్లా, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు, పూర్వ గవర్నర్లు, క్లబ్ పూర్వ బాధ్యులు, సభ్యుల సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.క్లబ్ పక్షాన శాశ్వత ప్రాజెక్టు నిర్మాణం,నిర్వహణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.క్లబ్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.క్లబ్ తక్షణ పూర్వ అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్.సుధాకర్ రెడ్డి, పి. హరికిషన్ రెడ్డి, పూర్వ గవర్నర్లు డాక్టర్ కే. రవీందర్ రెడ్డి, టి. లక్ష్మీ నరసింహారావు, కన్నా పరశురాములు, జిల్లా బాధ్యులు సిహెచ్. రఘునాథరెడ్డి, డాక్టర్ వి. శారద, ఆర్. వెంకన్న, డాక్టర్ పి. కిరణ్ కుమార్, రేవూరి రమణారెడ్డి, డాక్టర్ సురేష్ గారు,చంద్రగిరి ప్రసాద్, అజిత్, రాజమౌళి, రీజియన్ చైర్మన్ డి. సరేష్, రాజేశ్వరి, ఉషా మార్త, పెద్ది రేవతి, సంయుక్త,జోన్ చైర్మన్లు ఆర్. శ్రీదేవి, వి. దీప, క్లబ్ ప్రతినిధులు డాక్టర్ ఎస్. నాగవాణి, పి. రజిత, వి. శైలజ, ఏ.రాధిక, ఎం.మణి, రేణుకా దేవి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# వర్షం కోసం రైతన్న పడి కాపులు బోయినపల్లి లో కప్పతల్లి ఆట

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 22 : వర్షాకాలం మొదలై దాదాపు నెలకు ఆవస్తున్న వరుణుడి జాడ కనిపించట్లేదు తొలకరి వాహనాలకే సంతోషించి రైతులంతా దుక్కి దున్ని విత్తనాలు విత్తగా అప్పటినుండి వాన పడట్లేదు దీంతో వాన కోసం అన్నదాతలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. బోయిన్పల్లి మండల కేంద్రంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలనే ఆశయంతో రైతులు ఆదివారం వరుణ దేవుణ్ణి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. సంప్రదాయ విశ్వాసాలను పాటిస్తూ, కప్ప తల్లి ఆటను ఆడారు. బోరు బావులు ఎండిపోవడం, విత్తనాలు మాడి పోవడంతో పొలాలు వరుసగా ఎండ వేడిమిలో ముదిరిపోవడంతో రైతులు ఆందోళనకు గురవు తున్నారు. వర్షాలు కురవాలన్న ఆకాంక్షతో, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళలు కలసి గ్రామంలో వాడవాడల కప్పను రోకలి బండకు కట్టి తిరుగుతూ కప్పతల్లి ఆటను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వాగతం పలుకుతూ బిందెలతో కప్పతలపై నీళ్లు పోశారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతుల ఆకాంక్షకు ప్రకృతి అనుకూలంగా ఉండాలని, త్వరలోనే వర్షాలు కురవాలని రైతులు వరుణ దేవుని పై భారం వేస్తున్నారు



# హరిత సేనలో భాగంగా తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 22 : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం కేంద్రంలో ఆయన నివాసం లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా యొక్క జన్మదినం సందర్భంగా హరిత సేనలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందనీ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేన కార్యక్రమం రానున్న భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణ పరి రక్షణ కోసం చేపట్టారని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా నా వంతుగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బోయిని రాజు పాల్గొన్న హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాసరావు నియామకం

హుజూర్ నగర్ జూన్22 (వాయిస్ టుడే ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ధూళిపాల శ్రీనివాసరావును రెండోసారి నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం రోజు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మున్నూరు కాపు సంఘం కోసం కృషి చేస్తున్న ధూళిపాల శ్రీనివాసరావు ని గుర్తిస్తూ రాష్ట్ర కమిటీ రెండోసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవ సారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన కొండా దేవయ్య కి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.




# స్టేషన్ మాస్టర్ కుటుంబానికి అండగా మజ్దూర్ యూనియన్ నాయకులు

జమ్మికుంట జూన్ 22 (వాయిస్ టుడే): ఉప్పల్ రైల్వే స్టేషన్ లో ప్రమాదవశాత్తు మరణించిన జమ్మికుంట స్టేషన్ మాస్టర్ జనగాం మహేష్ ఎస్ సి ఆర్ ఎం యు 100 రూపాయలు సభ్యత్వం కలిగి ఉన్నారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. ఎస్సీఆర్ఎంయు జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సి. హెచ్. శంకర్ రావు ఆదేశాల మేరకు, జమ్మికుంట బ్రాంచ్ నాయకులు, ఘటనా స్థలానికి చేరుకుని, బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, అందులో భాగంగా ఈరోజు. రూ.50 వేలు అందిచడం జరిగింది. మరియు అంత్యక్రియల నిమిత్తం సీసీఎస్ యాజమాన్యం రూ. 10 వేలు అందజేశారు. సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్ మహేష్ కుటుంబానికి మజ్దూర్ యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ కార్యదర్శి బచ్చలి శ్రీనివాస్ బ్రాంచ్ చైర్మన్ ఉప్పుల రాజయ్య , బ్రాంచ్ ట్రెజరర్ ఎ.సాంబరాజు అసిస్టెంట్ సెక్రటరీ బి మొండయ్య ఎం.రవికుమార్ బ్రాంచి. వైస్ చైర్మన్లు జి. స్వప్న జి రాజేష్ ఈ. రమేష్. బ్రాంచ్ కన్వీనర్. పి.కుమారస్వామి కో కన్వీనర్ S.ప్రవీణ్ అశోక్ జగన్ రాజుకుమార్ పి రాజేందర్ తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

# నంబరు ప్లేట్‌లేని ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా

**:::అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

జమ్మికుంట జూన్ 22 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం పరిధిలోని విలాసాగర్, కొండపాక గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా మళ్లీ వేగం పుంజుకుంది. నంబరు ప్లేట్‌లను తొలిగించిన ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే పెద్ద ఎత్తున ఇసుకను అక్రమం గా తరలిస్తున్నారు. అతి వేగంతో ట్రాక్టర్ లు వీధుల గుండా రోడ్ ల పైన వెళ్తుండటం తో ప్రజల్లో భయధోళనలు మొదలయ్యాయి. బడి కి వెళ్ళే విద్యార్థులు, తెల్లవారితే పనులకు వెళ్ళే వారు ఈ ఇసుక ట్రాక్టర్ ల వేగాన్ని చూసి ప్రాణాలు అర చేతిలో పెట్టుకోవాల్సిన పరిస్తితి వస్తుంది. ఈ దందా స్థానికుల కళ్లకు కన్పిస్తున్నా, సంబంధిత అధికారుల స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎవరెవరు ఈ అక్రమ వ్యాపారానికి మద్దతుగా ఉన్నారో బయటపెట్టాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక మాఫియాను అడ్డుకునేందుకు సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని, నంబరు ప్లేట్‌లు లేని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# మాదక ద్రవ్యాల నివారణ లో ప్రతీ ఒక్కరు సహకరించాలి: వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట గ్రామం లో ఎస్ ఐ అంజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ప్రతీ ఒక్కరు సహకరించాలి అని, గంజాయి వంటి మాదక దృవ్యాల ను సాగుచేసినట్లు గాని, రవాణా చేసినట్టు గాని, సేవిస్తున్నట్టు గాని, విక్రయిస్తున్నట్టు తెలిసిన చట్ట పరమైన చర్యలు తప్పవు అని యువత మత్తు కి బానిస లు మరి తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని గంజాయి కి సంబందించిన సమాచారం ని పోలీస్ వారికి అందిస్తే వారి సమాచారం గొప్యం గా ఉంచుతాం అని మాదక ద్రవ్యాల నివారణలో ప్రతీ ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలి అని కోరారు.

# పాడి కౌశిక్‌రెడ్డితో నీకు పోలికా?

**హుజురాబాద్ లో నిన్ను లీడర్గా ఎవరైనా గుర్తిస్తున్నారా?**

**ఎల్కేజీ యూకేజీ పిల్లవానిలా ఉంది నీ ప్రవర్తన**

**స్థాయిని మరిచి విమర్శలు చేస్తున్నావా?**

**కనీసం వార్డు మెంబర్ గానైనా గెలవ గలవా?**

**కాంగ్రెస్ బాఫూన్ పై బి ఆర్ ఎస్ నేతల విస్మయం**

వీణవంక జూన్ 22 (వాయిస్ టుడే): కాంగ్రెస్ నాయకునిగా చెప్పుకునే వొడితల ప్రణవ్ స్థాయిని మించిన విమర్శలు చేస్తూ.. బఫూన్ లా వ్యవహరిస్తున్నాడని హుజూరాబాద్ బిఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం హుజరాబాద్ మండలంలో ప్రణవ్ చేసిన విమర్శలను గులాబీ నేతలు తిప్పికొట్టారు. ప్రణవ్ గతంలో బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాడని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించి.. కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు లను కలుసుకొని.. వారి పనితీరును మెచ్చుకొని.. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరి.. నీతులు వల్లిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రణవును అసలు నాయకునిగా ఎవరు గుర్తించడం లేదని, ఆయన వార్డ్ మెంబర్స్ స్థాయి కూడా కాదని దుయ్య బట్టారు. ఒక వార్డ్ మెంబర్ స్థాయి కూడా లేని ప్రణవ్ గొప్ప నాయకులైన వారిపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ఆయనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి జనంలో నుండి వచ్చిన నాయకుడు, ప్రజలు మెచ్చిన నాయకుడు, ప్రజా సమస్యలపై గళం వినిపిస్తున్న నేత, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్న నేత అని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై కౌశిక్ రెడ్డి ప్రతినిత్యం ప్రశ్నిస్తూనే ఉంటారని అన్నారు. కౌశిక్ పెరుగుతున్న ప్రజాధరణను జీర్ణించుకోలేక అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆరోపించారు. కేసులకు బెదిరితే లేదని, కచ్చితంగా హుజురాబాద్ నియోజకవర్గం లో భవిష్యత్తు కౌశిక్ రెడ్డి అని వారన్నారు. ప్రణవ్ ఇప్పటికైనా.. స్థాయిని మరిచి విమర్శలు మానుకోవాలని.. లేకుంటే రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు మధుసూదన్ రెడ్డి, బొబ్బల శ్రీధర్ రెడ్డి, చరణ్, భార్గవ్, మరియు మర్రి క్రాంతి, %దీ=ాూం% నాయకుడు రాహుల్, దాసారపు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల రాకేష్, మరియు కార్యకర్తలు నాగరాజు, రఘువరన్, మహేష్, వినయ్, రాజశేఖర్, రాజిరెడ్డి, సురేష్, దిలీప్, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు




జమ్మికుంట జూన్ 22 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పేర్కొన్న హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక జమ్మికుంట పట్టణ ప్రెస్ క్లబ్ లో ఫోరం నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల హామీల అమలు సాధనకు ప్రెస్ మీట్ నిర్వహించినట్టు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను మాత్రమే గుర్తు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని వేయాలని సూచించారు. తద్వారా భావితరాలకు ఉద్యమకారుల గురించి తెలిసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అవకాశాలు ఇవ్వాలని అన్ని పార్టీలను అడిగారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరు బాటలో నడిచిన ఉద్యమకారులను మరువద్దని విన్నవించారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలన్నారు. తాము కోరుతున్నవి ఆర్థికేతర అంశాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యమకారుల పక్షాన వారి సంక్షేమం కోసం ఉద్యమకారుల ఫోరం కొట్లాడుతుందని వెల్లడించారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జార?ండ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించేందుకు తొలుత ఓ కమిటీని వేయాలన్నారు. వాసాల రామస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 1969 తర్వాత మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని వెల్లడించారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు .. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు మాత్రమే అని, వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్టుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆకుల రాజేందర్, వాసాల రామస్వామి, మండల టౌన్ అధ్యక్షులు పొట్లాల మల్లేష్, నారపల్లిఅంజన్న, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్,రామిడి సూర్య, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భానుతదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్‌రెడ్డి ఒక రాజకీయ జోకర్: ప్రణవ్

**కేసీఆర్ కాళేశ్వరం,కేటీఆర్ కారు రేసింగ్,కవిత లిక్కర్ స్కాంల చుట్టూ తిరుగుతూ ఉంటే ఇవి సరిపోక కౌశిక్ రెడ్డి అనే ముల్లకంపను మీ చుట్టూ తగిలించుకుంటున్నారు.**

**బెదిరింపులు,వసూళ్ళు,ఇదే కౌశిక్ రెడ్డి రాజకీయం**

**బెదిరింపు కేసుకు,కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు.**

**బాధిత మహిళా ఫిర్యాదు చేస్తే అది ఫాల్తుకేసా?.**

**దమ్మక్కపేటలో పైప్ లైన్ పనులకు శ్రీకారం.**

**హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం..**

హుజురాబాద్ జూన్ 22 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని,ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని,భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో 20లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ప్రారంభం చేశారు. అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు ఎవరు తప్పు చేసిన అది ఒప్పు అన్నట్టుగా కేటీఆర్,హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని,అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలని అన్నారు. ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా,చస్తావా అని బెదిరిస్తే వ్యాపారి భార్య సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారనీ,ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని,ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడనీ?ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధిరౌడీలాగా,రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని అన్నారు. మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్తు కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్,హరీష్ రావు ను ప్రశ్నించారు. ఇదే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని,నియోజకవర్గంలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డి,స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారనీ,ఇంకోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మెరుస్తున్న బంగారం 'ధర'..

## పురాతన డిజైన్ ఆభరణాలపై వధువుల మోజు..!

భారతీయలకు అందునా మహిళలకు బంగారం అంటే ఎంతో ఇష్టం.. ప్రతి మహిళకూ ఆభరణాలపై మోజు ఉంటుంది. పెండ్లిండ్లు, శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయడంతోపాటు తమకు ఉన్న ఆభరణాలు ధరించడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. ఎప్పటికప్పుడు కొత్త మోడల్ ఆభరణాలపై మనస్సు పారేసుకునే అతివలు.. ఇప్పుడు పురాతన కాలం నాటి డిజైన్లు గల ఆభరణాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రత్యేకించి పెండ్లిండ్లలో నవ వధువు కోసం వారి తల్లిదండ్రులు బంగారంపై ఎంత వెచ్చించడానికైనా వెనుకాడరు. ద్రవ్యోల్బణం ప్రభావంతో రోజురోజుకు బంగారం ధర పెరుగుతున్నా ఆభరణాల కొనుగోలుకు మొగ్గుతున్నారు. గతేడాది పెండ్లిండ్లలో ఆభరణాల కొనుగోలుకు తల్లిదండ్రులు సగటున రూ.5-7 లక్షలు ఖర్చు చేస్తే, ఈ ఏడాది రూ.10 లక్షలు ఖర్చు చేస్తున్నారని ముంబై జవేరి బజార్ జ్యువెల్లరీ వ్యాపారులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా వధువులు పురాతన డిజైన్లపై మోజు పెంచుకుంటున్నారని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెల్లరీ డొమెస్టిక్ కౌన్సిల్ చైర్మన్ సాయం మెహ్రా తెలిపారు. గత నెల 23 నుంచి ఈ నెల 15 వరకు 35 లక్షల వివాహాలు జరిగాయి. ఈ సీజన్‌లో కోల్‌కతా జ్యువెల్లరీకి మంచి గిరాకీ వచ్చిందన్నారు. పెండ్లిండ్ల కోసం ఈ నెల 13కల్లా బంగారం కొనుగోళ్లు నిలిచిపోయాయన్నారు. పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో ఈ ఏడాది పది గ్రాముల బంగారం (24 క్యారెట్స్) ధర రూ.64 వేల వరకూ వెళుతుందన్నారు. దక్షిణ భారత దేశంలో పురాతన జ్యువెల్లరీకి డిమాండ్ పెరిగిందన్నారు సాయం మెహ్రా. గతేడాదితో పోలిస్తే 15 శాతం గిరాకీ ఎక్కువైందని చెప్పారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో భారీ మొత్తంలో బంగారం, ఆభరణాల కొనుగోళ్లు జరిగాయి. స్వచ్ఛమైన బంగారం ఆభరణాల కోసం ప్రజలు మొగ్గు చూపుతుండటంతో సేల్స్ పెరుగుతున్నాయి. తూర్పు రాష్ట్రాల పౌరులు, కుటుంబాలు కూడా బంగారం ఆభరణాల కోసం తమ బడ్జెట్ 10-15 శాతం పెంచుకుంటున్నారని సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండీ సువంకర్ సేన్ తెలిపారు. బంగారం, వజ్రాభరణాల కోసం 15 శాతం బడ్జెట్ కేటాయించినా.. ఆభరణాల కొనుగోలులో వజ్రాభరణాలకు గిరాకీ పెరిగిందన్నారు.

# పిల్లల విద్య కోసం ఏ ఫండ్ బెటర్?

**రాజేశ్.. మ్యూచువల్ ఫండ్స్‌కు కొత్త. తన కుమారుడి ఉన్నత విద్య కోసం రాబోయే 12 ఏండ్లపాటు నెలకు రూ.5వేల చొప్పున పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే ఏ మ్యూచువల్ ఫండ్ స్కీంను ఎంచుకోవాలో తెలియక సతమతమవుతున్నాడు. ఈ అయోమయం ఒక్క రాజేశ్‌కే కాదు.. విద్య, సొంతిల్లు, రిటైర్మెంట్ ఫండ్ తదితర లక్ష్యాల సాధన కోసం పెట్టుబడి మార్గాలను అన్వేషిస్తున్న ఇంకా ఎందరిదో. మరి మార్కెట్, ఆర్థిక నిపుణులు ఏం చెప్తున్నారో చూద్దాం.**



**ఇది గుర్తుంచుకోండి**

ముందుగా మీ పిల్లలను ఏం చదివించాలనుకుంటున్నారో.. దానికి ప్రస్తుతం అవుతున్న ఖర్చెంతో తెలుసుకోవాలి. ఆ మొత్తానికి 6 నుంచి 8 శాతం చొప్పున వార్షిక ద్రవ్యోల్బణం కలపాలి. పన్నులు ఇతరత్రా వ్యయాలనూ లెక్కించి ముందుకెళ్తే మరీ మంచిది. ఉదాహరణకు మీరు కోరుకుంటున్న కోర్సుకు ఇప్పుడు రూ.10 లక్షలు అవుతుందని అనుకుందాం. దీనికి 6 శాతం వార్షిక ద్రవ్యోల్బణాన్ని 12 ఏండ్లకు జోడిస్తే సుమారు రూ.20.12 లక్షలు అవుతుంది. కాబట్టి ఈ మొత్తం కోసం సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) కింద 12 ఏండ్లు ప్రతి నెలా పెట్టుబడిగా మీరు రూ.6,244 పెడితే సహజంగా అందే 12 శాతం ప్రతిఫలంతో ఆశించిన నగదును సమకూర్చుకోవచ్చు. మీరు పెట్టే పెట్టుబడి రూ.8,99,136. రాబడి రూ.11,13,006.58. మొత్తం రూ.20,12,142.58 పొందవచ్చు. ఈ రకమైన రాబడులను అందించే మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మార్కెట్‌లో ప్రస్తుతం చాలానే ఉన్నాయి. అనేక బ్యాంకులు, ఇతరత్రా సంస్థలూ వాటిని అందిస్తున్నాయి. ఒక్కసారి పరిశీలించి, మీకు అనువైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మార్కెట్ ఒడిదుడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి మీ రిస్క్ ప్రొఫైల్‌నుబట్టి ఓ నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. ఇందుకు మార్కెట్ ఎక్స్‌పర్ట్స్, మ్యూచువల్ ఫండ్ సలహాదారులను సంప్రదించడం చాలా మంచిది. తద్వారా మరింత మెరుగైన ఫలితాలను అందుకోవచ్చు. కాగా, కన్జర్వేటివ్ రిస్క్ ప్రొఫైలైతే లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను, మాడరేట్ రిస్క్ ప్రొఫైలైతే మల్టీ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌ను ఎంచుకోవడం మేలని మార్కెట్ పండితులు సూచిస్తున్నారు.

# 20 నుంచి కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్..




దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ కియా ఇండియా తన ఎస్‌యూవీ కియా సొనెట్ అప్‌డేటెడ్ వర్షన్ కియా సొనెట్ ఫేస్‌లిఫ్ట్ కారును వచ్చే ఏడాది మార్కెట్లో ఆవిష్కరించనున్నది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (అడాస్)తో వస్తున్న కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్ ఈ నెల 20 నుంచి ప్రారంభం అవుతాయి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మారుతి సుజుకి బ్రెజా, హ్యుండాయ్ వెన్యూ, టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ300 మోడల్ కార్లకు గట్టి పోటీ ఇవ్వనున్నది. 2019లో సెల్టోస్, 2020లో కార్నివాల్ ఎంవీపీ తర్వాత కియా మార్కెట్లోకి తెచ్చిన కారు సొనెట్.. కియా మోటార్స్ కార్ల విక్రయాల్లో కీలక భూమిక పోషిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో గల ప్రొడక్షన్ యూనిట్ ద్వారా సెల్టోస్, కార్నివాల్, సొనెట్ ఆవిష్కరించిన కియా ఇండియా.. సొనెట్ ఫేస్ లిఫ్ట్ కూడా ఇక్కడ నుంచే మార్కెట్లోకి తేనున్నది. తాజా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు ఎల్ఈడీ లైట్ బార్ కనెక్ట్ టూ టెయిల్ లైట్స్ ఉంటుంది. ఎనిమిది సింగిల్ టోన్ కలర్ ఆప్షన్లలో లభించనున్నది. ఎక్స్ లైన్ వేరియంట్ టూ డ్యుయల్ టోన్ కలర్స్ లో వస్తుంది. ఆలీవ్, వైట్, సిల్వర్, గ్రే, బ్లాక్, రెడ్, బ్లూ, క్లియర్ వైట్, రెడ్ విత్ బ్లాక్ రూఫ్, వైట్ విత్ బ్లాక్ రూఫ్ డ్యుయల్ టోన్ కలర్స్ ఉంటాయి. సొనెట్ ఫేస్ లిఫ్ట్ 10.25 అంగుళాల మెయిన్ టచ్ స్క్రీన్ డిస్ ప్లే, 10.25 అంగుళాల ఎల్ సీడీ డ్రైవర్ డిస్ ప్లే యూనిట్ ఉంటాయి. ఈ కారు 360-డిగ్రీల కమెరా రేర్ వ్యూ, స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్, సెవెన్ స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్, కియా కనెక్ట్ స్కిల్ విత్ అమెజాన్ అలెక్సా తదితర ఫీచర్లు ఉంటాయి. ఫార్వర్డ్ కొల్లిషన్ వార్నింగ్ , అవాయిడెన్స్ అసిస్ట్, లేన్ కీప్ అసిస్ట్ వంటి అడాస్ ఫీచర్లతో వస్తోంది కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్. కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు రెండు పెట్రోల్, ఒక డీజిల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.0 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజన్ గరిష్టంగా 118 బీహెచ్పీ విద్యుత్, 172 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ 81 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.5 లీటర్ల సీఆర్డీఐ డీజిల్ ఇంజిన్ గరిష్టంగా 113 బీహెచ్పీ, 250 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఐఎంటీ, సెవెన్ స్పీడ్ %--% డీసీటీ యూనిట్ కలిగి ఉంటాయి.